## మేడ్చల్ నుంచి ఐదుగురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక

**మేడ్చల్ సెప్టెంబర్ 4. ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపిక చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల్లో మేడ్చల్ మండలానికి చెందిన ఐదుగురు ఎంపికైనట్లు ఎఈవో వసంత కుమారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అందులో గిర్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయుడు అనంత పద్మనాభం, గుండ్ల పోచంపల్లి,అత్వెల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యా యులు గోపీనాథ్, రేణుకా బాయి,మేడ్చల్ ప్రాథమిక బాలిక పాఠశాల ఉపా ధ్యాయురాలు జ్యోతి, గౌడవెల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నాగేశ్వర్ లు ఎంపికయ్యారని తెలిపారు. వీరు నేడు కలెక్టర్ కార్యాలయంలో సన్మానం అందుకోనున్నారని పేర్కొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## శామీర్‌పేట పెద్ద చెరువులో ఆరంభమైన వినాయకుల నిమజ్జనం



శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనం కార్యక్రమం ఆరంభమైన దృశ్యం శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనం చేస్తున్న దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
వినాయకుల ఉత్సవాల్లో భాగంగ ఐదవ రోజు ఆదివారం రోజున ఉదయం నుంచే వినాయకుల నిమజ్జన కార్యక్రమం ఆరంభమైంది. శామీర్‌పేట పెద్ద చెరువులో ఉదయం నుంచి చిన్నచిన్న వినాయకులను, పెద్ద చెరువుకు తీసుకవచ్చి చెరువు ప్రాంగణంలో పూజలు చేసి నిమజ్జనం చేయటం జరిగింది. సాయంత్రం పెద్ద వినాయకులను ఊరేగింపుగా తీసుకవచ్చి చెరువులో నిమజ్జనం చేశారు. అయితే చెరువు నిండినందున క్రేన్‌ల ద్వారా వినాయకులను నిమజ్జనం చేయటం జరిగింది. చిన్న వినాయకులను, పెద్ద వినాయకులను అన్నింటిని కూడ క్రేన్ ద్వారా చెరువులో నిమజ్జనం చేయటం జరిగింది. అధికార యంత్రాంగం నిమజ్జనంకు సంబంధించి చెరువువద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. బారికేట్స్, విద్యుత్‌లైటింగ్, క్రేన్స్ ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాలను కొనసాగించారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల నుంచి నగర శివారులోని పలు ప్రాంతాల నుంచి వినాయకులను తీసుకవచ్చి చెరువులో నిమజ్జనం చేయటం జరిగింది. శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మైసమ్మ ఆలయంలో ఈ సందర్భంగ పలువురు భక్తులు దర్శించుకుని పూజలు చేయటం జరిగింది. వినాయకుల నిమజ్జనం సందర్భంగ శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద వేధిక ఏర్పాటు చేసి క్రేన్‌ల ద్వారా వినాయకులను నిమజ్జనం చేస్తున్నారు. ముందస్తుగా భారీ ఎత్తున పోలీసు బందోబస్తును కూడ ఏర్పాటు చేశారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు కూడ పాల్గొని వినాయకుల నిమజ్జనానికి సహకరిస్తున్నారు.

## తాండూరులో భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు
- చెరువులను తలపించిన కాలనీలు
- తీవ్ర ఇబ్బందులకు గురైన ప్రజలు



భారీ వర్షానికి జలమయమైన కాలనీ



వర్షపు నీటిలో మునిగిన కారు.



ఇంట్లో నుండి వర్షపు నీటిని తోడేస్తున్న బాదితుడు

**తాండూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:**
తాండూరులో భారీ వర్షం కురిసింది. శనివారం రాత్రి 7-30 గంటల నుంచి ప్రారంభమైన వర్షం సుమారు 3గంటల గంటపాటు ఏకదాటిగా కురిసింది. భారీ వర్షానికి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. కొన్ని కాలనీలు చిన్నపాటి చెరువులను తలపించారు. పట్టణంలోని మిత్రానగర్ పూర్తిగా నీట మునిగింది. ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీటిలో రాత్రంతా జాగరణ చేశారు. ఎటు చూసినా నీరు నిడడం.. నీరు పారే దారిలేకపోవడంతో ఎటూ వెళ్లలేక పడరాని పాట్లు పడ్డారు. ఇళ్లలో నుండి వర్షపు నీటిని బయటకు ఎత్తిపోసేందుకు నానా తంటాలు పడ్డారు. అదేవిదంగా మున్సిపల్ పరిధిలోని సాయిపూర్. తులసీనగర్, భవానీ నగర్, ఆదర్శనగర్ పాతకుంట, గొల్లచెరువు తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. కాలనీలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఇళ్ల చుట్టూచేరిన వర్షపు నీటితో చిన్న పాటి చెరువులను తలపించాయి. పలు కాలనీల్లో మురుగు కాల్వలు దెబ్బతిన్నాయి. పట్టణంలోని పలు చోట్ల రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారీ గుంతల్లో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు శనివారం రాత్రి భారీ వర్షం పడటంతో తాండూరు - హైదరాబాద్ రోడ్డు మార్గంలోని రాజీవ్ కాలనీ రోడ్డు పూర్తిగా జలదిగ్బందమైంది. ఈ రోడ్డు మార్గం లో ఉన్న చిలుక వాగు నాల నుంచి వరదనీరు పెద్ద ఎత్తున ప్రవహించింది. రోడ్డు మద్యన ఉన్న డివైడర్‌పై నుండి వర్షపు నీరు అలుగులా ప్రవహించింది. దీంతో ఆప్రాంతం చిన్నపాటి చెరువులా మరిపోయింది. కొన్ని గంటల పాటు రోడ్డుపై రాకపోకలు స్తంబించిపోయాయి. ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే, చిలుక వాగు కబ్జాకు గురి కావడంతోనే వర్షపు నీరు వెళ్లే దారి లేక నీరంతా రోడ్లపైకి, ఇళ్ల మద్యన చేరి చెరువులను తలపిస్తున్నాయని స్థానికులు ఆరోపించారు. చిలుకవాగు సమస్య పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే స్పందించి చిలుకవాగు సమస్య పరిష్కరించాలని, లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కేంద్ర మంత్రి పాండేకు స్వాగతం పలికిన శ్రీధర్ యాదవ్



**శంషాబాద్ సెప్టెంబర్4,ప్రభాతవార్త :**
హైదరాబాద్ నగరానికి విచ్చేసిన కేంద్ర మంత్రి మహేంద్ర నాథ్ పాండేకు శంషాబాద్‌లో ఘన స్వాగతం లభించింది. బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఆయనకు శాలువాతో సత్కరించి బోకే అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు.

## కలెక్టరేట్ ఎదుట టీచర్ల నిరహారదీక్ష

-బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్డ్ కొరకు ఉపాధ్యాయుల దీక్ష



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ఉపాధ్యాయుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సామూహిక నిరహారదీక్ష చేసిన టీచర్ల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
జిల్లా నూతన కలెక్టరేట్ ముందు టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ కొరకు సామూహిక నిరహారదీక్ష కార్యక్రమం జరిగింది. ఆదివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ముందు ఉపాధ్యాయుల సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒక రోజు సామూహిక నిరహారదీక్ష కార్యక్రమం జరిగింది. అయితే సెప్టెంబరు 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం (గురుపూజోత్సవం) జరుపుకుంటున్నందున దీంతో ఒక రోజు ముందుగానే ఆదివారం నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు ఈ మేరకు కలెక్టరేట్ వద్ద సామూహిక నిరహారదీక్షను చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సామూహిక నిరహారదీక్ష కార్యక్రమంలో పలువురు యుఎస్‌పిసి నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలంగ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్‌ను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని దసరా సెలవుల్లో ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పండిత్, పిఇటిల పోస్టులను ఉన్నతీకరణ చేయాలని వారు కోరారు. జిఓ 317లో దొర్లిన పొరపాట్లను సవరించాలని ఆయా డిమాండ్లతో ఉపాధ్యాయుల సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరహారదీక్షను చేపట్టటం జరిగిందన్నారు. ఎంతో కాలంగ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు లేనందున పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాద్యాయులు లేనందున భోదనకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నట్లు యుఎస్‌పిసి జిల్లా కమిటీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలకు అవసరమైన అదనపు తరగతుల గదులు, అదనపు ఉపాధ్యాయులు, అటెండర్లు, జూనియర్ అసిస్టెంట్, స్కావెంజర్ పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సామూహిక నిరహారదీక్ష కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.జయ సింహారెడ్డి, పి.రమేశ్‌కుమార్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మాచారి, రాఘవేందర్, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కుమారస్వామి,దేవిజ్యానాయక్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు పురుషోత్తం, కృపాకర్, ఫకీర్‌నాయుడు, సింహాచలం, తిరుపతి, హరేరాం, సుధాకర్, లక్ష్మణ్, కొండల్‌రెడ్డి, మాదవరావు, హన్మంత్ పలువురు సామూహిక నిరహారదీక్షలో పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు ఉపాధ్యాయులు కూడ పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తెలంగాణ అగ్రగామి: మంత్రి

**కీసర, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌గృహకల్పకాలనీలో ఆదివారం ఆయన బస్తీ దవాఖానా భవనాన్ని ప్రారంభించారు. కాలనీ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు బస్తీదావాఖాను ఇక్కడ ఏర్పాటు చేశామని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం దమ్మాయిగూడ మున్సిపాలిటీకి మంజూరైన 540 కొత్త ఆసరా పింఛన్లకు సంబంధించి లబ్దిదారులకు మంత్రి చేతుల మీదుగా పింఛను కార్డులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



ఆర్‌జికెకాలనీలో బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

## పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- టికెట్ ఎవరికిచ్చిన గెలిపించాల్సిన బ్యాధత కార్యకర్తలదే
- చేవెళ్ళ టికెట్ మాజీ ఎమ్మెల్యే రత్నంకే..సందేహం లేదు
- చేవెళ్లలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే రత్నం జన్మదిన వేడుకలు
- చేవెళ్ల మండల కేంద్రంలో ఎటూ చూసిన జనమే..జనం
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పిలుపు



చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



చేవెళ్ల మండల కేంద్రంలో ర్యాలీ తీసున్న నాయకులు

**చేవెళ్ళ, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం జన్మదిన వెడుకలు ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గంలోని చేవెళ్ళ,షాబాద్, శంకర్‌పల్లి,మొయినాబాద్, నవాబ్‌పెట్ మండలాల్లోని కార్యకర్తలు, ఎంపిటిసిలు, సర్పంచులు భారీ సంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే రత్నంకు శుభాకంక్షలు తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఎటూ చూసిన జనంతో కిటకిటలాడింది. స్వచ్ఛందగా జనం తండోప తండాలుగా తరలి వచ్చి జన్మధిన శుభాకాంక్షలు పుష్ప గుచ్ఛాలతో తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని, చేవెళ్ల టికెట్ ఎవరికిచ్చిన గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు.మెము ఎవరికి వ్యతిరేకం కాదని, పార్టీలో ఉన్న వారందరు సమానమే మా కంటూ, పార్టీలో గ్రూపు రాజకీయాలు మానుకుని పార్టీ పటిష్టితకు పనిచేయాలన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల ప్రకారం పనిచేయాలని, పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన కట్టుబడి ఉండాలన్నారు. గతంలో కెఎస్ రత్నం జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో చేవెళ్ల నియోజకర్గ అభివృద్ధికి ఎంతగానో పనిచేశారన్నారు.ప్రజలకు సేవలు అందించే నాయకుడు ఎప్పుడు ప్రజల గుండెల్లో ఉంటాడని, రాజకీయాలు శాశ్వతం కాదని, మనం చేసిన మంచి పనులే మనలను గెలిపించుతాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే మరింతగా అభివృద్ధి చేందిందన్నారు.పార్టీలోని ప్రతి ఒక్కరి అభిప్రాయాలను తెలుసుకుని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పార్టీకి సర్పంచులు, కార్యకర్తలు ముల స్థంబాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రత్నం, ఎమ్మెల్యే కాలె యాదయ్యలు మాకు ఇద్దరు సమానమేనని, మెము ఎవరకి వ్యతిరేకం కాదన్నారు. పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్‌ను ఇచ్చిన వారి విజయానికి పాటుపడుతామన్నారు. పార్టీ అభ్యర్థిని గెలిపించాల్సిన మనందరిపై ఉందన్నారు. టికెట్ ఎవరికి ఇవ్వాలని పార్టీ అధిష్టానం సర్వేలు చేస్తుందని, ఇప్పుడె టికెట్‌ల కోసం పోటీ పడోద్దన్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించుకుంటూ,అభివృద్ధి పనులు చేసిన నాయకులకు ప్రజల్లో స్థానం ఉంటుందన్నారు.రానున్న ఎన్నికల్లో చేవెళ్ల టికెట్ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నంకే వస్తుందని, కార్యకర్తలు ఏలాంటి సందేహ పడవద్దంటూ పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ సునితారెడ్డి, వికారాబాద్ జిల్లా నాయకుడు నాగేందర్ గౌడ్,మాజీ ఎంపిపిలు విజయభాస్కర్‌రెడ్డి, బాల్‌రాజ్, సర్పంచులు వెంకటేశంగుప్తా, సక్కుబాయి అమరేందర్‌గౌడ్,బీమయ్య, లావణ్య శంకర్, సులోచన అంజనేయులు, జాంగీర్,మాజీ ఎంపిపి రాజ్యలక్ష్మి ప్రకాష్‌గౌడ్, మంగలి యాదగిరి, శేరి పెంటారెడ్డి,ఆలీ, రాఘవేందర్‌రెడ్డి, వనం మహేందర్‌రెడ్డి, హన్మంత్ యాదవ్, వనం లక్ష్మీకాంత్‌రెడ్డి, మాసన్నగారి మాణిక్యరెడ్డి, బేగరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి శిలాఫలకాలే పరిమితమా..?

-నీళ్లు రాకున్నా బిల్లులు..చౌదరిగూడలో బిజెపి నిరసన
-మంత్రి రాజీనామా చేస్తేనే అభివృద్ధికి నిధులు వస్తాయి



చౌదరిగూడలో మంత్రి మల్లారెడ్డి వేసిన శిలాఫలకానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపి అధ్యక్షులు ప్రవీణ్‌రావు ( ఓయూకాలనీలో నల్లా మీటర్‌ను పరిశీలిస్తున్న దృశ్యం)

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో ప్రజాసమస్యపై బిజెపి నిరసన చేపట్టింది. ఆదివారం బిజెపి మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని పలు కాలనీలను సందర్శించి ప్రజా సమస్యలపై స్పందించారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు నాయకుల బృందం కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విజయపురికాలనీ, ఓయూకాలనీలో మిషన్ భగీరథ కింద హైదరాబాద్ జలమండలి అధికారులు ఇంటింటికి నీటి సరఫరా చేస్తామని హామీ ఇచ్చా విస్మరించారని విమర్శించారు. ఆయా కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న పైపులైను పనులు, నల్లా మీటర్లను పరిశీలించారు. ఓయూకాలనీలో ఆకుల మోహన్ ఇంటికి ప్లాట్ నంబర్ 111కి జల మండలి మీటర్ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నీటి సరఫరా చేయడం లేదని బిల్లు మాత్రం నెలకు రూ.242ల చొప్పున మొత్తం రూ.5,767లు పంపించారని తెలిపారు. హైదరా బాద్‌లో నల్లా బిల్లులు మాఫీ చేశారని ఇక్కడ నీరు రావడం లేదని బిల్లు ఎందుకు పంపించారని తమకు మాఫీ చేయాలని ఇళ్ల యాజ మానులు డిమాండ్ చేశారు. అనంతరం కొర్రెముల రోడ్డులోని వీకర్‌సెక్షన్ కాలనీకి మంత్రి మల్లారెడ్డి వేసిన శిలాఫలకాన్ని పాలా భిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు ప్రవీణ్‌రావులు మాట్లాడుతూ గత డిసెంబర్‌లో సిడిపి నిధులు రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మించేందుకు మంత్రి శిలా ఫలకం వేసి భూమిపూజ చేసినా పనులు చేపట్టకపోవడం సిగ్గు చేటన్నారు. మంత్రి నిధులు లేకున్నా ఆర్భాటంగా శిలిఫలకాలు వేసి గొప్పలు చెబుతున్నారని గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని దుయ్యబట్టారు. జిల్లాలోనే పెద్ద గ్రామపంచాయతీలో ప్రజలు మంచినీరు, రోడ్డు, డ్రైనేజీ సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి మల్లారెడ్డిలు ప్రభుత్వ పథకాలపై గొప్పగా ప్రచారం చేస్తున్నారు గాని అధికారులతో పనులు చేయించడం లేదని ఇకనైనా చౌదరిగూడలో ప్రజా సమ స్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీర్జాదీ గూడ ఎంసి బిజెపి అధ్యక్షులు నమలికొండ అనిల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు కొటగిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, వార్డుసభ్యులు బేలె సురేశ్, కోఆప్షన్ సభ్యులు అల్వాల వెంకటేశ్, కాలనీల అధ్యక్షులు ప్రతాప్, వెంకట్‌రెడ్డి, నాయకులు బసవ రాజుగౌడ్, ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, కొమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, కొత్త బాలుయాద్, సతీష్, చిరంజీవి, అనిల్, రమేశ్‌నాయుడు, సాయిలు, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ఎంపిపి, నాయకులు గణనాథుడికి పూజలు చేశారు.

## భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

**ఆమనగల్లు, సెప్టెంబర్04, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కోలాహలంగా కొనసాగుతున్నాయి. భక్తులు గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు. మండపాల వద్ద భక్తుల సందడితో నిత్యం పండగ వాతావరణం నెలకొన్నది. వెంకటేశ్వర కాలనీలోని వినాయక మండపం వద్ద బావండ్ల శివశంకర్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబసభ్యులు భార్య సునీత, కుమారుడు బావండ్ల తరుణ్‌లు అన్నదానం చేశారు. స్థానిక కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ, ఎస్సై ధర్మేశ్, సంఘ సేవకులు పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యూష, గుర్రం సురేష్, సునీల్, సుధీర్, శ్రీను, కిరణ్, రామదాసు, నగేశ్, జగధీశ్, శ్యాంసుందర్, సాయిలు తదితరులు ఉన్నారు. అలాగే శివాలయం నగర్ కాలనీలో రామాసేన యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిల్లు యాదవ్, మధుయాదవ్, బొక్క శ్రీశైలం, అఫ్రోజ్, ఫిరోజ్, వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.



శివాలయం నగర్ కాలనీలో శ్రీరామసేన యూత్ ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న భక్తులు



వెంకటేశ్వర కాలనీలోని వినాయక మండపం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై ధర్మేశ్, సంఘ సేవకులు పాపిశెట్టి రాము

## సురంగల్ గ్రామంలో ఉచిత వైద్యశిబిరం



**మొయినాబాద్ సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
ఉచితంగా వైద్య సేవలు అందించడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని యువతలో ఈ మాత్రం చైతన్యం, సేవా భావం కలిగి ఉండటం నేటి సమాజానికి ఎంతో మేలు చేస్తుందని మొయినాబాద్ సిఐ లక్ష్మిరెడ్డి అన్నారు, ఆదివారం మండలంలోని సురంగల్ గ్రామంలో అదేగ్రామానికి చెందిన పాండు యాదవ్, మెట్టిగారి నవీన్ కుమార్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రో ఓమియోపతి ప్రిమోడికల్ క్యాంప్ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మిరెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఉచితంగా మెడికల్ క్యాంప్ నిర్వహించిన పాండు యాదవ్‌ను అభినందించారు, అనంతం పేద ప్రజల కోసం కార్పోరేట్ సంస్థలు, వైద్యాధికారులు గ్రామాల్లో ఉచితంగా సేవలు చేయాలని అన్నారు. ఈ సమాజం మంచి స్థాయిలో ఉంటుందని అన్నారు. యువత సమాజా సేవ చేయడానికి ముందుకు రావాలన్నారు, కంటీ పరీక్షలు, బీపీ చెక్‌చేసి మందులు అందజేసారు, వైద్య బృందం డా. ఎండీ ఇషాక్ ఆలీ, ఎం.శ్రీనివాస్, పద్మభాను, విక్రమ్, స్వరూప్ రెడ్డి, నవీణ్, డా, శాలీనిలు వైద్య పరీక్షలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగనాయక్, నాయకులు బాస్కరచారి, రవిందర్ రెడ్డి, సీతారాం రెడ్డి, ప్రభుయాదవ్, జైపాల్ రెడ్డి, మాధవరెడ్డి, గౌతమ్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, నారాయణ రెడ్డి, శ్రీనివాస్‌చారి, సాయినంద చారి, సాయి పాల్గోన్నారు.

## షర్మిల పాదయాత్రకు తరిలిన నాయకులు



పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

**మాడ్గుల, సెప్టెంబర్04, ప్రభాతవార్త:-**
మాడ్గుల మండలం నుండి వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైస్ షర్మిల పాదయాత్రకు మండలం నుండి భారిగా తరిలి వేళ్లారు. షర్మిల చేపట్టిన పాదయాత్ర ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల నుండి వంగూరు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండలం నుండి పలు గ్రామాల నుండి షర్మిలకు స్వాగతం పలకాడనికి తరిలి వేళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్యగౌడ్, తోలు ప్రసాద్, పందుల లింగం, ఏర్పుల తిరుపతి, తోలు నరేష్, తోలు జంగయ్య, సాయి, రవి తదితరులు తరిలివేళ్లారు.

## గణనాథునికి పూజలు చేసిన శ్రీనివాస్ యాదవ్



అన్నదానం చేస్తున్న శ్రీనివాస్ యాదవ్, తదితరులు

**తలకొండపల్లి సెప్టెంబర్4, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో నవయువకమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్, ఆరిఫ్, బుచ్చయ్య, విష్ణువర్ధన్ , గోపాల కృష్ణ, మోహన్ లాల్, శ్రీనివాస్, విజయ్ కుమార్, కృష్ణయ్య, శ్రీరామ్, అశోక్, సుదర్శన్, శ్రీకాంత్, నగేష్, రాజేందర్ రెడ్డి, సత్యం గౌడ్, శేఖర్, యాదగిరి, రవి, సింహయ్య, అంజి, రాఘవేందర్, పరందాములు, లింగం, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**జగన్నాథ స్వాముల 10వ ఆరాధానోత్సవంలో పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్**
తలకొండపల్లి మండల మాధాయపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సద్గురు శ్రీ బాలీశ్వరి మాత ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి కందురు శంకరయ్య ఆధ్వర్యంలో సద్గురు శ్రీశ్రీశ్రీ జగన్నాథ స్వాములు వారి 10వ ఆరాధానోత్సవ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు దయానంద, భూమానంద, దేవనంద, ఆశ్రమ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, సర్పంచ్ రమేష్ యాదవ్, భక్తులు బుచ్చయ్య గౌడ్, అంజయ్య గౌడ్, విష్ణుమూర్తి, లక్ష్మయ్య యాదవ్, ఇస్తారి , చంద్రయ్య గౌడ్, శివారెడ్డి, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## వినాయకుడు మండపాల వద్ద జోరుగా అన్నదాన కార్యక్రమాలు



భక్తులకు అన్నదానం చేస్తున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భద్రారెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పలువురు నాయకులు పాల్గొన్నారు. వినాయక మండపాల్లో ప్రతిష్టించిన గణేశుడ్ని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్ తదితర గ్రామంలో భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ తెరాస రాష్ట్ర నాయకుడు సిహెచ్. భద్రారెడ్డి పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, దొంకెని బిక్షపతి గౌడ్, ఉప సర్పంచ్ ఎలుసాని అయిలయ్య యాదవ్, గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నేత పన్నాల ప్రభాకర్ రెడ్డి, కవాడీ మాధవా రెడ్డి టీఆర్ఎస్ నాయకులు దొంకెని శంకర్ గౌడ్, సిహెచ్. వేణు, బొడిగే శ్రీనివాస్ గౌడ్, కె. వీరేశం తదితరులు పాల్గొన్నారు. పోచారం మున్సిపల్‌లోని అన్నోజిగూడలోని శ్రీ లక్ష్మీ నర్సింహ కాలనీ, సాయి నగర్ కాలనీ, నారపల్లి తదితర చోట్ల ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. అంతకు ముందు వినాయకుడికి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు అబ్బవతి నర్సింహ, బి. రాజేశ్వర్ రెడ్డి, జితేందర్ నాయక్, మాజీ సర్పంచ్ చిన్న నర్సింహులు గౌడ్, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం : ఎంపిపి

**శామీర్‌పేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
మూడుచింతలపల్లి మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సన్మానించటం జరుగుతుందని మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్ పేర్కొన్నారు.

# కబ్జాదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలి

-చిలుక వాగు కబ్జారాయులపై చర్యలు తీసుకోవాలి
-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్

**తాండూరు సెప్టెంబర్4, ప్రభాతవార్త :**
చిలుక వాగు కబ్జాదారులపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి తాండూరు మున్సిపల్ పరిధిలోని వార్డు నెంబర్ 13 మిత్ర నగర్ కాలనీ వరద నీటితో పూర్తిగా మునిగింది. కాలనీ వాసులు అంతా జాగరణ చేయవలసిన పరిస్థితి ఏర్పడి ఇబ్బందులకు గురయ్యారు. ఆదివారం ఉదయం ఇంట్లోకి చేరిన నీటిని తోడేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా బిజెపి కార్యదర్శి యు.రమేష్ కుమార్ బిజెపి నాయకులతో కలిసి మిత్ర నగర్ కాలనీని సందర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందిని ప్రత్యక్షంగా చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొన్ని గంటల పాటు కురిసిన వర్షానికి మున్సిపల్ పరిధిలోని మిత్ర నగర్ నీటిలో మునగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలా ఉంటే రానున్న రోజులో ఎలా ఉంటుందని అన్నారు. కాలనీలో ఉన్న ప్రజలు పలు మార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించిన కూడా ఇంత వరకు పరామర్శించిన పాపన పోలేదని అన్నారు. కాలనీ గుండా వెళ్లే చిలుక వాగు కొందరు కబ్జా రాయుళ్ల వల్ల నాలా మొత్తం కబ్జాకు గురైందని ఆరోపించారు. ప్రభుత్వం అధికారులు వెంటనే చిలుకలవాగు కబ్జారాయుళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడున్న కాలనీలో నీరు నిలవకుండా చూడాలని అన్నారు. అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు చేపట్టాలని లేదంటే కాలనీవాసులకు అండగా ఉండి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బంటారం భద్రేశ్వర్ ,భాను, పవర్, విక్కిరెడ్డి, మహేష్, కందనెల్లి, కాలనీ వాసులు, దీపక్, ప్రతాప్ సింగ్, ఠాకూర్, తదితరులు ఉన్నారు.



మిత్ర నగర్ కాలనీలో పర్యటిస్తున్న బిజెపి నాయకులు

## పరిహారాన్ని ఫలహారంగా తిన్నారు



మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు

**షాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
చందన్‌వెల్లి భూనిర్వాసితులకు అందే పరిహారంను ఫలహారంగా తిన్నారని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హైతాబాద్‌లో భూనిర్వాసితులకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రజల క్షేమాన్ని కాంక్షించేందుకు తయారు చేసిన చట్టాలను ప్రభుత్వమే తొక్కేయడం భావ్యం కాదన్నారు. జీవించే హక్కు, ప్రశ్నించే హక్కును ఆర్టికల్ 21 ప్రకారం ప్రజలకు రాజ్యాంగం కల్పించిందన్నారు. రైతులు సాగు చేస్తున్నది ప్రభుత్వ భూమి అయిన సంబంధిత రైతుల అనుమతి లేకుండా ఏమి చేయకూడదన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో భూమి సేకరించాల్సి వస్తే అక్కడ మార్కెట్ విలువకు నాలుగు రేట్లు ఎక్కువ చెల్లించాలని చట్టం చెబుతుందన్నారు. నాయకులు, అధికారులు కుమ్మక్కై రైతులకు అందాల్సిన పరిహారంను ఫలహారంగా తిన్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాకా రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ ఇంచార్జీ కంజర్ల ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, బీజేవైఎం నాయకులు రాము, పార్టీ మండల అధ్యక్షులు కిరణ్, ,నాయకులు జనార ్ధన్‌రెడ్డి, రవిగౌడ్, చందన్‌వెల్లి భూనిర్వాసితులు తదితరులు ఉన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ సేవలను విస్తరిస్తాం : చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి



మేడిగడ్డలో ఉద్యోగ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న సుంకిని రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, సెప్టెంబర్4, ప్రభాతవార్త:**
సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ఆవిర్భవించిన ఐక్యత ఫౌండేషన్ సేవలను అన్ని ప్రాంతాలకు విస్తరించి సమాజాభివృద్ధికి పాటుపడుతామని ఫౌండేషన్ చైర్మన్ సుంకిని రాఘవేందర్‌రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కనీస అవసరాలు కల్పనే ధ్యేయంగా ప్రణాళిక బద్దంగా ఫౌండేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. గ్రామాలలో చరిత్ర కల్గిన దేవాలయాల అభివృద్ధి, సిసి రోడ్లు, అంతర్గత మురుగుకాల్వలు, ప్రతిభ కల్గిన విద్యార్థులకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఆమనగల్లు మండలంలో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు. మేడిగడ్డ తండాలో శ్రీరామంజనేయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేశ్ ఉత్సవాలలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. ఉత్సవ నిర్వహకులు చైర్మన్ సుంకిని రాఘవేందర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు.

**పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి**
పోలీస్ ఉద్యోగాలకు సన్నదం అవుతున్న అభ్యర్థులకు ఐక్యత ఫౌండేషన్ చేయూతనందించింది. అభ్యర్థులకు కావలసిన స్టడీ మెటీరియల్‌తోపాటు ప్యాంట్, టీషర్టు, షూస్‌లను అందజేసింది. దీనికి గాను దాదాపు 3లక్షలు వెచ్చించి అభ్యర్థులకు అండగా నిలిచినట్లు సుంకిని రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మేడిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక సిఐ జాల ఉపేందర్, ఎస్సై ధర్మేశ్, సర్పంచ్ అంబర్‌సింగ్‌ల సమక్షంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిని రాఘవేందర్‌రెడ్డి 80 మంది అభ్యర్థులకు అందజేశారు. ఈమేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉద్యోగాలకు సన్నదం అవుతున్న అభ్యర్థులు విశేషంగా కృషి చేసి తమ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి ప్రసాద్, గన్నోజు సత్యం తదితరులు పాల్గొన్నారు.

**మైసమ్మ ఆలయ అభివృద్ధికి విరాళం.....**
ఆమనగల్లు పట్టణంలోని సురసముద్రం చెరువు కట్టపై గల ప్రముఖ కట్ట మైసమ్మ దేవాలయాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చేయూతనందిస్తుందని చైర్మన్ సుంకిని రాఘవేందర్‌రెడ్డి అన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయాన్ని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దుతే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం చైర్మన్ సుంకిని ఆలయాన్ని సందర్శించి మైసమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వహకులు మొక్తాల వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో చైర్మన్ సుంకిని రాఘవేందర్‌రెడ్డి, ప్రతినిధి ప్రసాద్‌ను శాలువాతో సత్కరించారు. సన్మాన సభలో ఆలయాభివృద్ధికి రూ. 3లక్షలు విరాళాన్ని ప్రకటించారు. ఇప్పటి వరకు అనేక దేవాలయాలను అభివృద్ధి పరిచినట్లు సుంకిని తెలిపారు. కార్యక్రమంలో మొక్తాల అంజయ్య, ఎర్రవోలు యాదయ్య, ఎర్రవోలు మహేశ్, గన్నోజు సత్యం తదితరులు ఉన్నారు.

## వివేకానంద యూత్ గణపతి వద్ద అన్నదానం



ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ వివేకానందయూత్ వినాయక మండపం వద్ద అన్నదానం చేస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని స్వామివివేకానంద యువజన సంఘం ఆవరణలో ఆదివారం అన్నదానం చేశారు. యూత్ ఆధ్వర్యంలో శ్రీవిఘ్నేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపం వద్ద మాజీ సర్పంచ్-జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు గణనాథుడిని దర్శించుకొని పూజలు చేయగా యూత్ సభ్యులు వారిని సన్మానించారు. పరిసర కాలనీల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్, మున్సిపల్ టిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి శశిధరణ్, దంతాల వెంకటయ్య, కిషన్‌రావు, నాగభూషణం, దంతూరి గోపాల్‌గౌడ్, వీరేందర్‌యాదవ్, యూత్ అధ్యక్షులు మున్నాబాయ్, దంతాల అనిల్‌కుమార్, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్, బర్ల సహదేవ్, దంతూరి సుధాకర్‌గౌడ్, పి.రమేశ్, రాంమోహన్, శివకుమార్, రామకృష్ణ, నందరాజ్, శ్రీను, సిద్దు, సచిన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బ్రహ్మయ్య కాలనీలో గణపయ్యకు ఘనంగా పూజలు

-పాల్గొన్న ప్రధాన కార్యదర్శి మధుగౌడ్ పుణ్యదంపతులు



**నాగారం సెప్టెంబర్4, ప్రభాతవార్త :**
శివపార్వతి తనయుడు శ్రీ వినాయక స్వామిని మొట్టమొదట పూజలు చేయడం శుభసూచకమని బ్రహ్మయ్య కాలనీ ప్రధాన కార్యదర్శి గుండు మధు గౌడ్ అన్నారు. నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నాగారం మున్సిపల్ 7వ. వార్డు బ్రహ్మయ్య కాలనీలో వినాయక స్వామికి ఘనంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయురారోగ్యాములతో సుఖసంతోషాములతో ఉండాలని కాలనీ ప్రధాన కార్యదర్శి గుండు మధు శైలజగౌడ్, పుణ్యదంపతులు వినాయక స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మహాగణనాథునికి నూతన వస్త్రాలంకరణ చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆయన ఆశీర్వాదం అందుకున్నారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో తిరుపతి, శ్రీనివాస్ రావు, శ్రీశైలం, యాదగిరి, ఆనంద్ రాజ్, నరేష్, జైపాల్ రెడ్డి, పాపా నాయక్, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్4, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బొంరాస్‌పేట్ మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎస్ నరేందర్ దీప్లానాయక్‌తాండ, రాజశేఖర్ బోట్లోనితాండలో పనిచేస్తున్న ఎస్‌జీటి టీచర్లు ఎంపికకావడం జరిగింది. సోమవారం నాడు ఎంపికైన వారికి వికారాబాద్ జిల్లా కేంద్రంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు బొంరాస్‌పేట్ మండలంలో 8మందికి సన్మాన కార్యక్రమం సోమవారం నాడు బొంరాస్‌పేట్ మండల విద్యావనరుల కేంద్రంలో మండలానికి చెందిన 8మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సంధ్య

**కొడంగల్ రూరల్, సెప్టెంబర్,3 (ప్రభాతవార్త):** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కొడంగల్ మండల పరిధిలోని పాత కొడంగల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య ఎంపికయ్యారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సులభంగా బోధిస్తుండటం, సరళీకరణ, నవీకరణ, బోధనాంశాలతో పిల్లల మదిలో సుస్థిర విధానంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయురాలు సంధ్య ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం హర్షణీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్ అన్నారు.

## అన్ని దానాలకన్న అన్నదానం గొప్పది

-సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



**నాగారం సెప్టెంబర్4, ప్రభాతవార్త :** అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి గ్రామంలో బండెలా బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నల్లోల్ల లత కుమార్ దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, బి.మల్లేష్ యాదవ్, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, నల్లోల కుమార్, కౌన్సిలర్లు గోక కళావతి యాదగిరి, ఎలిజాల నాగేష్ గౌడ్, పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గండి ఓం ప్రకాష్ గౌడ్, పొట్ట శ్రీశైలం, పొట్ట విగ్నేష్, బాల రాజు యాదవ్, గండిపల్లి అశోక్, బాలరం, పెంటయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య....

**షాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. షాబాద్ ఇన్స్పెక్టర్ ఆశోక్ తెలిపిన వివరాల ప్రకారం....మండల పరిధిలోని ఆస్పల్లిగూడ గ్రామానికి చెందిన గోద మల్లయ్య(60) గొర్రెల కాపరి మల్లయ్య గత నాలుగు రోజుల క్రితం తన భార్యతో గొడవ పడి మనస్థాపం చెందిన ఆస్పల్లిగూడ గేటు సమీపంలో గల చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతున్ని కుమారుడు నర్సింహ్మా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గట్టుఇప్పలపల్లి గ్రామంలో డ్రైనేజీ పనులు ప్రారంభం



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న వైఎస్ ఎంపిపి, సర్పంచ్, తదితరులు

**తలకొండపల్లి సెప్టెంబర్4, ప్రభాతవార్త :**
జడ్పినిధుల నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయలను జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ,వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో జడ్పినిధులతో అండర్ డ్రైనేజీ పనులను సర్పంచ్ జయమ్మ వెంకటయ్యతో కలిసి వైఎస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మేక మోహన్ రెడ్డి ఇంటి నుండి కత్తి హన్మంత్ రెడ్డి ఇంటి వరకు ,మేక మోహన్ రెడ్డి ఇంటి గంజి వెంకటయ్య, మంచ మాణిక్యం ఇంటి వరకు డ్రైనేజీ పనులు చేయనున్నట్లు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేరొ ్కన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, సెక్రెటరీ రాఘవేం దర్, ఉప సర్పంచ్ బాల స్వామి, నరేష్, పర్వత్ రెడ్డి, వివిధ నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ నియోజకవర్గం మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి షాద్‌నగర్ పట్టణానికి చెందిన షాద్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి రూ.25వేలను ఆలయ నిర్మాన కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ... దైవ కార్యానికి తన వంతు సహాయం అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి విరాళం అంజేసినన జగన్మోహన్‌రెడ్డి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమం లో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు కక్కునూరి వెంకటేష్ గుప్త పాల్గొన్నారు.

## పాఠశాలలో వంటగదికి రేకులు ఏర్పాటు



**తలకొండపల్లి సెప్టెంబర్4, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీలో పరిధిలో గల ప్రైమరీ స్కూల్‌లో ఉన్న వంటగది వర్షాలకు కురవడంతో ప్రధానోపాధ్యాయులు కొండల్ రెడ్డి సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వివరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ వంటగదిని సందర్శించి కొత్త రేకులను వేయించి అదే విధంగా కంకర బెడ్డు వేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఎన్ రమేష్ నాయక్, ప్రైమరీ స్కూల్ చైర్మన్, ఎస్.మల్లేష్ నాయక్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాములు, కె.గోపాల్ రెడ్డి, ఎం.కృష్ణయ్య, ఎం.విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్ కేశ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలోని కొర్రెముల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పొట్ట ఆగమ్మ కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ ఆదివారం అందజేశారు. గ్రామంలో బీదలు చనిపోతే గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గత సంవత్సర కాలంగా అందజేస్తుండటం పట్ల గ్రామస్తులు సర్పంచ్ ఉదారత్వతాన్ని కొనియాడుతున్నారు. ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, డి. ఆంజనేయులు, కోళ్ల యాదగిరి పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం : శ్రీశైలం



ఆలయాభివృద్ధికి విరాళాన్ని అందజేస్తున్న కొండాపురం శ్రీశైలం

**యాచారం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఇటీవల ప్రతిష్టించిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య ఆలయ అభివృద్ధికి గాను కొండాపురం శ్రీశైలం రూ. 15 వేలు ఆర్థిక విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్తాల యాదయ్య, గజ్జ సత్యనారాయణ, గజ్జ మల్లేష్, ముక్తాల జంగయ్యగౌడ్, మురళి, నందీశ్వర్, కారింగ నాగరాజు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## 6న పింఛన్ల కార్డులను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

**యాచారం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**
ఈ నెల 6న యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్స్‌లో మండలంలో నూతన ఫించన్ లబ్దిదారులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నేడు ఫించన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయనున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటూ కొత్త ఫించన్లు మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.



చేవెళ్ల మండలం మల్లారెడ్డి గూడ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన ఎర్రోనికోటాల గ్రామంలోని వినాయకుడి విగ్రహం వద్ద ఆదివారం పూజలు చేస్తున్న ముడిమ్యాల సహకార సంఘం వైఎస్ చైర్మన్ మల్లేష్ కుటుంబ సభ్యులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన జడ్పీ చైర్‌పర్సన్



వినాయకుడి పూజలో పాల్గొన్న జడ్పీ చైర్పర్సన్ తదితరులు

**బషీరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
బషీరాబాద్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు వికారాబాద్ జిల్లా చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్‌కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల ఎంపిపి కరుణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, గ్రామ వార్డు సభ్యులు రాజు యాదవ్, రాజు ఈర్లపల్లి మండల నాయకులు శ్రావణ్ కుమార్, కుప్పన్‌కోట్ చందర్, హన్మంతు, బద్లాపూర్ నరేందర్, రియాజ్, గ్రామస్థులు బిచ్చిరెడ్డి, యువనాయకులు రాజు, గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కుత్బోద్దిన్

**బషీరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర బషీరాబాద్ లో ఒకేషనల్ ఉపాధ్యాయుడు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. 1986లో ఉద్యోగ జీవితంలో ప్రవేశించి 'పాషా' అని ముద్దగా పిలుచుకునే ఈ ఉపాధ్యాయుడు విద్యార్థి మిత్రుడిగా పేరుగాంచారు. బషీరాబాద్ లోని యువత మొత్తం ఈయన శిష్యులే అనడం అతిశయోక్తి కాదు ఒకేషనల్‌కు సంబంధించి రాష్ట్ర స్థాయిలో వృత్యంతర శిక్షణలు పొందిన అనుభవంతో మండలానికి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టారు. ఎంతోమంది విద్యార్థులకు ఒకేషనల్ విద్యలో ఉత్తమ శిక్షణ అందించడం, వినూత్న రీతిలో బోధనకు గాను ఈయనకు జిల్లా ఉత్తమ అవార్డు వరించింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సధాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, హన్మంత్ నాయక్, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

## వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే



వినాయకుడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

**బషీరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:**
బషీరాబాద్ మండల కేంద్రంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలకు తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువ నాయకులు ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ మండల అధ్యక్షుడు రాము నాయక్, పవన్ ఠాకూర్, సాయిలు గౌడ్, వార్డు సభ్యుడు సిద్దార్థ. నాయకులు రాజన్న, రాములు, నర్సిములు, ఎంపిటిసి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కవ్వగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**-పాల్గొన్న సర్పంచ్ రమేష్ యాదవ్, ముదిరాజ్ సంఘం నాయకులు**



అన్నదానం చేస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

**శంషాబాద్ సెప్టెంబర్4, ప్రభాతవార్త :**
కవ్వగూడ గ్రామపంచాయతీ పరిధిలోని వినాయక విగ్రహం వద్ద స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కల బాలరాజు, కుక్కల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని సర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్ ప్రారంభించారు. సర్పంచ్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ....గ్రామస్థులందరూ కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ప్రజల మధ్యన ఐక్యమత్యాన్ని పెంపొందించడం కోసం వినాయక నవరాత్రి ఉత్సవాలు తోడ్పడతాయని అన్నారు. ఈ సందర్భంగా బాలరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కవ్వగూడ గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉంటే మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్తులందరూ ఏకతాటిపైకి వచ్చి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మావతి సుదర్శన్ ముదిరాజ్, ఎంపిటిసి యాటకారి సంగీ త, సిద్ధేశ్వర ముదిరాజ్, కవ్వగూడ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉప్పరిపల్లి 2వ వార్డు కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

**శామీర్‌పేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
తూంకుంట మున్సిపాల్టీలోని ఉప్పరిపల్లిలో (2వ వార్డు) కాంగ్రెస్ కమిటీని ఆదివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్నుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని 2వ వార్డు ఉప్పరిపల్లిలో కాంగ్రెస్ కమిటీ ఎన్నిక సందర్భంగ కాంగ్రెస్ నాయకులు మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. మండల మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, మున్సిపాల్టీ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పి.లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు హరిగోపాల్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పి.ధర్మారెడ్డి, నాయకులు ఎన్.మల్లేశ్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, ఎస్.దుర్గయ్య, ఎన్.రాకేశ్‌లు ఉప్పరిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉప్పరిపల్లి 2వ వార్డు కాంగ్రెస్ కమిటీని మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ప్రకటించారు. ఉప్పరిపల్లి 2వ వార్డు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా గురిజాల బాబు, ఉపాధ్యక్షులు పొలమొల్ల రాకేశ్, ప్రధాన కార్యదర్శిగా జి.శేఖర్, కార్యదర్శిగా గడ్డం ప్రసాద్, కోశాధికారిగా తాండ్ర శ్యామ్‌లను ఎన్నుకోవటం జరిగిందన్నారు. అదే విధంగ యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎలకుర్తి బాను, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పొలమొల్ల ఎర్ర కృష్ణ, ఉపాధ్యక్షులుగా బొక్క రామ కృష్ణ, కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులుగా కర్కపట్ల రాజు, కిసాన్‌సెల్ అధ్యక్షులుగా సికోటి నరసింహులను ఎన్నుకోవటం జరిగిందన్నారు.



ఉప్పరిపల్లిలో గ్రామంలో వార్డు కాంగ్రెస్ కమిటీ ఎన్నిక సందర్భంగ పాల్గొన్న మండల మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, పాల్గొన్న పలువురు నాయకులు

# గణపయ్యకు ఘనంగా వీడ్కోలు..

## - శోభాయమానంగా గణనాథుల శోభయాత్ర



నిమజ్జనానికి తరలుతున్న గణపయ్య.



గణనాథులకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే.



బందోబస్తును పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**తాండూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**
ఐదు రోజులపాటు పూజలందుకున్న గణనాథులకు తాండూరులో ఘనంగా వీడ్కోలు పలికారు. గణపయ్యా.. సెలవిక అంటూ ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. విగ్రహాల ఊరెగింపు శోభాయమానంగా కొనసాగింది. మధ్యాహ్నం నుంచే విగ్రహాలను ట్రాక్టర్లు, ఆటోలు తదితర వాహనాలలో ఊరెగింపుగా నిమజ్జనానికి తరలించారు. సాయంత్రం ఒక్కసారే భారీగా విగ్రహాలు తరలిరావడంతో అక్కడక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విగ్రహాలను పలు వాహనాల్లో తరలిస్తూ వాటి ముందు యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. యోగ్‌చాప్, చిరుతల భజన, సన్నాయి వాయిద్యాలు, డప్పు వాయిద్యాల మద్య ఊరెగింపు కోలాహలంగా సాగింది. పట్టణంలోని భద్రేశ్వర చౌక్ దగ్గర వినాయక విగ్రహాలకు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రదపటేల్ పాల్గొని గణనాథులకు స్వాగతం పలికారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి గౌరవాధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్, ఉత్సవ సమితి అద్యక్షురాలు, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రవిగౌడ్, నాయకులు పట్లోళ్ల నర్సింలు, బంటారం సుధాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, వివిధ పార్టీల మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. తాండూరులోని నలుమూలల నుంచి వినాయకులను నిమజ్జనం చేసేందుకు శోభ యాత్రగా తరలివెళ్లాయి. గంజ్ నుంచి మర్రిచెట్టు కూ డలి, గాంధీచౌక్ మీదుగా భద్రేశ్వర చౌక్ దగ్గరకు చేరుకున్న వినాయక విగ్రహాలకు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. శోభయాత్రను తిలకించేందుకు వివిద ప్రాంతాలనుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

**భారీ పోలీసు బందోబస్తు**

నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టీ బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పర్యవేక్షణలో 450మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ స్థాయిలో బందోబస్తు నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీ రషీద్‌తో పాటు ముగ్గురు డిఎస్పీలు, 10మంది సిఐలు, 30మంది ఎస్‌ఐలు, మిగతా హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, మహిళా పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. అదేవిదంగా నిమజ్జన మార్గాలలో అడుగడుగునా సిసికెమరాలతో గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. ప్రతి వినాయకుని దగ్గర మఫ్టీలో పోలీసులు వీడియో కెమరాలతో చిత్రికరించారు. తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్, పట్టణ, రూరల్ సిఐలు రాజేందర్‌రెడ్డి, రాంబాబులతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటలిజెన్స్ పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఉత్సవాలలో ఎలాంటి గోడవలు, తారతమ్యాలు లేకుండా శాంతియుతంగా వేడుకలు జరుపుకునేలా గట్టి బందోబస్తు చేపట్టారు.

# నా జీవితం ప్రజా సేవకే అంకితం

## -రత్నం జన్మదిన వేడుకలు సక్సెస్ -చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

**చేవెళ్ళ, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
నా జీవితం ప్రజా సేవకే అంతితమని, పదివిలో ఉన్న లేకున్న ప్రజలకు సేవలు చేసేందుకు నిరంతరం పాటుపడుతానని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. అదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం జన్మదిన వెడుకలు అంబరాన్ని తాకాయి. చేవెళ్ల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాలకు పూల మాలలు వేశారు. డప్పుల వాయిద్యాలతో భారీ ఎత్తున పెద్ద సంఖ్యలో జనం స్వచ్చందంగా ర్యాలీ తీశారు. షాబాద్ చౌరస్తా నుండి కెజిఆర్ గార్డెన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. దీంతో చేవెళ్ల మండల కేంద్రం జనంతో కిక్కిరిసి పోయింది. ఏటూ జనంతో చేవెళ్ళ పట్టణం కళకళాలాడింది. అభిమానంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చి శూభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నంకు గజమాలతో మంగలి యాదగిరి, సర్పంచ్ వెంకటేశంగుప్తాలు సత్కరించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. తాను ప్రజా సేవ చేయటానికే రాజకీయాలకు వచ్చానన్నారు. గతంలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో చేవెళ్ల నియోజకర్గ అభివృద్దికి ఎంతగానో పనిచేశానన్నారు. జన్మదిన వెడుకలు విజయవంతంగా ముగిసింది. చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కెఎ స్ రత్నం జన్మదిన వేడుకలు సక్సెస్ కావడంతో ప్రతి ఒక్కరు సంతోషం వ్యక్తం చేశారు.



చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నంను గజమాలతో సత్కరిస్తున్న మంగళి యాదగిరి, సర్పంచ్ వెంకటేశంగుప్తాలు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమయం ఆసన్నమైంది

**కొత్తూర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
దేశంలో, రాష్ట్రంలోని విద్దూరమైన పాలన కొనసాగుతుందని ఎవరికి వారే ఆర్థిక విధ్వంసానికి పాల్పడుతూ ప్రజాజీవనంతో తెలగాటం ఆడుతున్నారని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ విమర్శించారు. ఆదివారం కొత్తూర్ మండలంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... దేశంలో మోడీ ప్రభుత్వం విచ్చలవిడిగా ఆర్థిక విధ్వంసానికి పాల్పడుతుందని ఆర్థిక నేరగాళ్లను ప్రోత్సహిస్తుందని విమర్శించారు. ఓవైపు దేశాన్ని బీజేపీ ప్రభుత్వం లూటీ చేస్తుంటే రాష్ట్రాన్ని మాత్రం కేసీఆర్ కుటుంబం లూటీ చేస్తుందని ఘాటు వ్యాఖ్యాలు చేశారు. దేశవ్యాప్తంగా గుజరాత్ ఆర్థిక నేరగాళ్ల వ్యాపారం ముసుగులో దేశాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. మోడీ అనుచరులు, సన్నిహితులు కొందరూ అన్ని బ్యాంకులు లూటీ చేసి దేశం నుండి పరారై విదేశాల్లో జల్సాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. లక్షల రూపాయాలను బ్యాంకుల నుండి కొల్లగొట్టారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ దేశ ఆర్థిక వ్యవస్థను మోడీ అనుచరులు పీల్చి పిప్పి చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ధ్వంసమైన ఆర్థిక పరిస్థితిని సరి చేసుకోవడానికి మళ్లీ మోడీ ప్రభుత్వం పన్నుల రూపంలో ప్రజలను పీడిస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవసరమైన చిన్న వస్తువులపైన కూడా పన్నులు వేసి దోచుకుంటుందన్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటూ చక్కగా ప్రజా వనరులను ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువనేత రాహుల్‌గాంధీ ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద పెద్ద ఎత్తున్న నిరసన తెలుపుతున్నారన్నారు. దీనికోసం షాద్‌నగర్ నియోజవకర్గం నుండి కార్యకర్తలు కార్యక్రమానికి వెళ్లారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు రాంలీలా మైదాన్‌లో ద్రవ్యోల్బణం పెరుగుదలపై నిరసన తెలియజేయడానికి ఛలో ఢిల్లీ ర్యాలీకి పిలుపునిచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ సహా సీనియర్ నేతలు పాల్గొన్నారని, నేడు దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మత విద్వేషాలని పేర్కొన్నారు. ప్రతిపక్షాల నోరు మూయించేందుకు కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌లను దుర్వినియోగం చేస్తుందన్నారు. రోజురోజుకి పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిత్యావసరాలపై వస్తూ సేవల పన్ను విధింపుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా తమ స్వరం మరింత తీవ్రం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరయ్యగౌడ్, ఎంపీటీసీ కుమారస్వామిగౌడ్, ఎంపీటీసీ చంద్రపాల్‌రెడ్డి, మేకకూడా సర్పంచ్ పాండురంగారెడ్డి, కొత్తూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్‌ముదిరాజ్, సింగిల్ విండో డైరెక్టర్ అంజియాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ రామస్వామి, సూక్య నాయక్, సీతారం, మాధవులు, రాయికల్ శ్రీనివాస్, లింగారెడ్డిగూడ ఆశోక్, శేఖర్, గంగమోని సత్తయ్య, నందిగామ కృష్ణ, నర్సింలు, మల్లేష్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్

## స్పీడ్ బ్రేకర్లు వేయించిన మోహన్‌రెడ్డి



గుండ్లపోచంపల్లిలో స్పీడ్ బేకర్లు వేయిస్తున్న బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 4. ప్రభాతవార్త :**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని 4వ వార్డు పరిధిలో రోడ్డుపై ప్రమాదాల నివారణకు గాను బీజేపీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరంమోహన్‌రెడ్డి స్పీడ్ బేకర్లు వేయించాడు, స్థానికంగా ఏర్పడిన నూతన అపార్ట్‌మెంట్‌ల నుండి వస్తున్న బారీ వాహానాలతో ప్రమాదాలు జరుగకుండా ఉండాలని, ప్రజల ఇబ్బందిని గుర్తించిన ఆయన ఆదివారం వాటిని ఏర్పాటు చేయించాడు.

## గణేష్ మండపాల నిర్వహకులకు సన్మానం



మేడ్చల్‌కు చెందిన గణేష్ మండపాల నిర్వహకులను సన్మానిస్తున్న గణేష్ హిందు ఉత్సవ కమిటి సభ్యులు

**మేడ్చల్ సెప్టెంబర్ 4. ప్రభాతవార్త :**
గణేష్ హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలోమేడ్చల్‌లోని వినాయక మండప నిర్వహకులకు ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వయించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వహనపై పలు మార్గదర్శక సూచనలుచేశారు. దేశం బాగుండాలంటే వ్యక్తులు బాగుండాలని, ఆ వ్యక్తులు సంఘటితంగా ఉన్నప్పుడేదేశం సురక్షితంగా ఉంటుందని సూచించారు. గణేష్ ఉత్సవాల్లో పాల్గొనె యువకులుదేశభక్తిని కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ విభాగ ప్రచారక్ జగన్నాథ్, రాజేశ్వర్ గురుస్వామి, జాతీయ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, పర్యావరణ ప్రముఖ్ మల్లికార్జున్, లక్ష్మణ్ ముదిరాజ్, విష్ణు, సంతోష్, శాంతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కాలనీల్లో ఐక్యత

**-బోడుప్పల్ అనఘాపురి కాలనీలో గణపతి హోమం, అన్నదాన కార్యక్రమం**

**మేడిపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
ఆధ్యాత్మిక కార్యక్రమాలు కాలనీవాసులను ఐకమత్యంగా ఉండేందుకు దోహదం చేస్తాయని బోడుప్పల్ కార్పొరేటర్లు కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని అనఘాపురి కాలనీ ఉత్సవ మండపంవద్ద ఆదివారం గణపతి హోమం, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా 4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెల్లెంకి జయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు మహదేవభట్ల శ్రీనివాస్‌శర్మ, మహదేవభట్ల రాజశేఖర్‌శర్మ గణపతి హోమాన్ని జరిపించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్లు కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డిలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..కాలనీవాసుల ఐక్యతకు మరోరూపే అనఘాపురి కాలనీ సంక్షేమ సంఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనఘాపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెల్లెంకి జయపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఉమ్మడోజు యాదగిరిచారి, కోశాధికారి ఆకుల సదాశివ, సలహాదారు ఎర్రోజు యాదగిరిచారి, సమన్వయకర్త మెంతెన అబ్బసాయిలు, సంయుక్త కార్యదర్శి కొంగరి సంతోష్, సామ రామ్‌రెడ్డి, కొత్తోజు కృష్ణ, సభ్యులు సత్యనారాయణ, సుదాకర్‌రెడ్డి, గోలి వెంకటేష్, శ్రీనివాస్, రవిచంద్రన్, గ్రీన్‌సిటీ కాలనీ అధ్యక్షుడు బీరప్ప, బిక్షం రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్ అనఘాపురి కాలనీ అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి

## పండుగలు శాంతి యుతంగా నిర్వహించుకోవాలి

**-సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మిరెడ్డి**



**మొయినాబాద్ సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
అందరు ఏకమై పండుగను శాంతి యుతంగా సుక సంతోషాలతో నిర్వహించుకోవాలని మొయినాబాద్ మండల సిఐ లక్ష్మిరెడ్డి అన్నారు, ఆదివారం మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో మాజి ఎంపీటీసి ఈగ రమాదేవి, టీఆర్ఎస్ నాయకులు ఈగ రవిందర్ రెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించారు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు, వినాయకుని పూజలు అన్న ప్రసాద కార్యక్రమంలో సిఐ లక్ష్మిరెడ్డి మరియు ఎస్ఐ లింగ నాయక్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుల ఉత్సవాలను గ్రామంలో అందరు ఏకమై పండుగలు శాంతి యుతంగా నిర్వహించుకుంటు వస్తున్న సాంప్రదాయం అన్నారు, అదే సాంప్రదాయం ముందుకు తీసుకెళ్లాలని అన్నారు, అందరిలో దైవభక్తిని పెంచుకుంటు చెడు వెసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు, నిమర్జనం రోజు గ్రామంలో అందరు కలిసి మేలిసి ఉత్సవాలను నిర్వహించుకోవాలని శాంతి భద్రతలకు ఏలాంటి విగాతం కలిగించకుండా ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ లావణ్య బాస్కరచారి, మండల నిర్వాహకులు విజేశ్వర్ రెడ్డి, అరివింద్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి, సాయినందా, మచెందర్, జి శ్రీకాంత్, సాయి కిరణ్ రెడ్డి, ప్రనవ్ రెడ్డి, నాయకులు బాస్కరచారి, యాలాల గౌతమ్ రెడ్డి, మాధవరెడ్డి, సురెందర్ గౌడ్, ప్రభూయాదవ్, విక్రమ్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, పాండు యాదవ్, మాణిక్‌రెడ్డి, ప్రశాంత్ గౌడ్, మాణిక్, మహేందర్ రెడ్డి, మధుసుదన్ గౌడ్, శ్రీనివాస్‌చారి, సాయి పాల్గోన్నారు.

## నేడు ఉపాధ్యాయుల దినోత్సవం

**-ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా స్థాయికి ఎంపిక : ఎంఇఓ**

**శామీర్‌పేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
సెప్టెంబరు 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు సంబంధించి జిల్లా స్థాయికి ఉత్తమ ఉపాధ్యాయులుగా పలువురు ఎంపిక కావటం జరిగిందని శామీర్‌పేట ఉమ్మడి మండల ఎంఇఓ వసంతకుమారి తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన వారి వివరాలను ఆమె వివరించారు. శామీర్‌పేట మండలం నుంచి జిల్లా స్థాయికి ఐదుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు తెలిపారు. వీరిలో అలియాబాద్ జడ్పీహైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ రాజేందర్, స్కూల్ అసిస్టెంట్ వెంకటయ్య, తూంకుంట జడ్పీహైస్కూల్ నుంచి పిఇటి జి.శ్వేత, పిఎస్ శామీర్‌పేట నుంచి ఎస్‌జిటి కె.రమాదేవి, పిఎస్ తుర్కపల్లి నుంచి ఎస్‌జిటి కె.పద్మజలు ఎంపిక జరిగినట్లు తెలిపారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండలం నుంచి కొల్తూర్ జడ్పీహైస్కూల్ నుంచి స్కూల్ అసిస్టెంట్ ఆనంద్‌జోషి, పిఎస్ లింగాపూర్‌తండ నుంచి ఎస్‌జిటి డి.రమేశ్‌లు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన ఉత్తమ టీచర్లకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సన్మాన కార్యక్రమం జరుగుతుందని శామీర్‌పేట ఉమ్మడి మండల ఎంఇఓ వసంతకుమారి పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బొమ్మరాసిపేట్ పరిధిలోని లియోనియాలో రిసార్టులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**
శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002 పదవతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఆదివారం మధ్యాహ్నం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామ పరిధిలోని లియోనియా రిసార్టులో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగ జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులంతా ఒకే వేధికకు చేరుకుని పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 100మంది విద్యార్థులలో 50 మంది వరకు పూర్వ విద్యార్థులు పాల్గొని పూర్వ ఉపాధ్యాయులను ఘనంగ సన్మానించారు. ఆ తరువాత ఆటపాటలతో చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాటి ఉపాద్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నదానం

**కొడంగల్ రూరల్, సెప్టెంబరు, 4 ప్రభాతవార్త;** గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం మున్సిపాలిటి పరిధిలోని 2వ వార్డులో కౌన్సిలర్ మధుయాదవ్ గణనాథుడికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అదే విధంగా మండల పరిధిలోని హస్నాబాద్‌లో బలభీమ సేన ఆలయం దగ్గర ప్రతిష్టించిన వినాయకుడిని ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం కోసం శ్రీశైలంకు తరలించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.పకీరప్ప, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



2వ వార్డులో గణనాథుడికి పూజలు చేస్తున్న కౌన్సిలర్ మధుయాదవ్